# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది: 18.03.2022

## పెంచిన ఆర్టీసీ చార్జీలను ఉపసంహరించుకోవాలి
## బడ్జెట్‌లో 2 శాతం నిధులు కేటాయించాలి

**- నిరసన ప్రదర్శనలకు పిలుపు**

తెలంగాణ రాష్ట్రంలో పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, మెట్రో డీలక్స్ ఆర్టీసీ బస్సుల్లో టిక్కెట్ ఛార్జీలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై భారాన్ని వేయడాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణమే పెంచిన చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నది. పెంచిన ఆర్టీసీ చార్జీలను వ్యతిరేకిస్తూ ఎక్కడికక్కడ నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపునిస్తున్నది.

తెలంగాణ ప్రభుత్వం ఆర్డినరీ బస్సుల్లో 10 కిలోమీటర్ల నుండి, మెట్రో ఎక్స్‌ప్రెస్‌ల్లో 6 కిలోమీటర్ల నుండి, మెట్రో డిలక్స్‌లో 4 కిలోమీటర్ల నుండి 5 రూపాయల చొప్పున టిక్కెట్ ధరలు పెంచి ప్రజలపై భారం వేస్తున్నది. అదే విధంగా పల్లెవెలుగు బస్సుల్లో 13 రూపాయలున్న టికెట్ ధరను 15 రూపాయలకు, రు.17 మరియు 18 ఉన్న టిక్కెట్ ధరను 20 రూపాయలకు పెంచింది. దీనికి తోడు టోల్‌ప్లాజా ఛార్జీలను కూడా ప్రజల నుండి అదనంగా వసూలు చేస్తున్నది. ఇది ప్రజా రవాణ అయిన ఆర్టీసీపై ఆధారపడి ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలపై అదనపు భారమే అవుతుంది.

ఆర్టీసీ నష్టాల బాటనుండి గట్టెక్కించడానికి బడ్జెట్‌లో సరిపోయినన్ని నిధులు కేటాయించి సంస్థను నిలబెట్టుకోవాల్సిన ప్రభుత్వం, నేడు ఆర్టీసీ ఆస్తులను ప్రయివేటువారికి కట్టబెట్టి, ప్రయాణ టిక్కెట్టు రేట్లు పెంచి పూడ్చుకోవాలని చూస్తున్నది. దీంతో ఆ సంస్థ ఆస్థులను కోల్పోవడమే కాకుండా, ప్రజలపై పెనుభారం పడుతున్నది. ఆర్టీసీ నష్టాలను ప్రజల మీద రుద్దకుండా కొన్ని రాష్ట్రాలలో ఆయా ప్రభుత్వాలే భరిస్తున్నాయి. ప్రజలకు రాయితీలను కూడా అందిస్తున్నాయి. అందువల్ల తక్షణమే ఆర్టీసీకి 2శాతం నిధులు కేటాయించి ఆర్టీసీని ఆదుకోవాలని, పెంచిన టిక్కెట్ ధరలను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి